# STEP UP AND PREPONEMENT CLARIFICATIONS – IKYOPADHYAYA BY CH.RAVI

**1.ప్రశ్న:** (i) నేను 2002 డీఎస్సీలో స్పెషల్ వి.వి.గా ఎంపికై డిసెంబర్ 2005 లో రెగ్యులర్ ఎస్.జి.టి. గా నియామకమయ్యాను. 1.7.08 నాడు ఆర్పీస్- 2010 నందు నా వేతనం రు.11,530/- గా ఉన్నది. అయితే 2003 డీఎస్సీ లో ఎంపికై 7.12.2005 న అప్రెంటీస్ ఎస్ జి టి గా చేరిన ఒక ఉపాధ్యాయుడు ఆరు నెలలు ఇ.ఓ.ఎల్ కారణంగా 14.7.08 న రెగ్యులర్ స్కేల్ పొందాడు, ఆయనకు ఆర్.పి.ఎస్ 2010 స్కేళ్ళలో 2 నోషనల్ ఇంక్రిమెంట్ లతో కలుపుకుని వేతనం రు.12190/- అవుతున్నది. ఆటను నాకంటే జూనియర్ అయినందున నాకు స్టెప్ అప్ వర్తిస్తుందా? www.apteachers.in

(ii) 2001,2002 DSC స్కూల్ అసిస్టెంట్ లు 1.7.08 నాడు ఆర్.పి.ఎస్-10 లో రు. 14860/- వేతనం పొందుతూ ఉంటుండగా, 2003 డీఎస్సీ వారు 1.10.08 నాడు 2 నోషనల్ ఇంక్రిమెంట్ కలుపుకుని రు. 15700/- వేతనం పొందుతున్నారు. ఈ వ్యత్యాసం సవరించేందుకు పరిష్కారం ఏమిటి?

**జవాబు:** ప్రస్తుతం అమలులో ఉన్న స్టెప్ అప్ నిబందనల ప్రకారం ఈ వ్యత్యాసం సవరించడానికి అవకాసం లేదుకానీ ఎఫ్ఆర్ 27 ప్రకారం ప్రత్యేక సందర్భాలలో ప్రీమెచుర్ ఇంక్రిమెంట్ మంజూరు చేసే అధికారం ప్రభుత్వానికి ఉన్నది కనుక మీరు మీ జూనియర్ వేతన వివరాలతో కంపారిటివ్ స్టేట్మెంట్ తయారు చేసి డిఇవో ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోండి -Ch.Ravi, IKYOPADHYAYA (NOV-10 )

---

**2.ప్రశ్న:** నేను 29.10.88 న ఎం.ఎ, బిఎస్సీ, బి.ఇ.డి అర్హతలతో ఎస్ఎ(సైన్సు) గాను, మరొకరు అదే తేదిన ఎం.ఎ., బి.ఇ.డి అర్హతలతో (సోషల్) గా చేరాము. ఇరువురము ఒకేసారి SPP-I, SPP-II, ప్రమోషన్ లు పొందిన అనంతరము 8.10.05 న ఎచ్.ఎమ్ ప్రమోషన్ పొందాము. అతనికి అదనపు అర్హతకు 1988 లో ఒక ఇంక్రిమెంట్ పిపి గా మంజూరైనది. నాకు అదనపు ఇంక్రిమెంట్ కు అర్హత లేదు. ప్రస్తుతం అతని బేసిక్30,740/- కాగా నా బేసిక్ పే 29200/- ఈ వ్యత్యాసం స్టెప్ అప్ ద్వారా సరి చెయ్యవచ్చా?

**జవాబు:** లేదు, అదనపు అర్హతల కారణంగా వచ్చిన వ్యత్యాసాన్ని స్టెప్ అప్ ద్వారా సరిచేయటానికి ప్రస్తుత నిబంధనలు అనుమతించడం లేదు-(- Nov-2010)

---

**3.ప్రశ్న:** నేను Untrained గా 19.1.2002 న జాయిన్ అయి శిక్షణ అనంతరం 1.5.06 నుండి నుండి వార్షిక ఇంక్రిమెంట్లు పొందుతున్నాను మరొకరు 2002 డి.ఎస్.సి లో స్పెషల్ వి.వి. గా ఎంపికై 26.10.05 న రెగ్యులర్ స్కేల్ పొంది 1.10.06 నుండి ఇంక్రిమెంట్లు పొందుతున్నారు 1.7.08 న ఆర్.పి.ఎస్-10 నందు ఇరువురి వేతనం ఒకే స్టేజి (Rs.10,900) వద్ద ఫిక్స్ అయింది. నాకంటే జూనియర్ ఐన అతనికి 2008 అక్టోబర్ లోనే ఇంక్రిమెంట్ వస్తుండగా నేను 2009 మే వరకు ఆగవలసి వస్తుంది నా వేతనం అతనితో సమానం చేసుకొనే అవకాసం ఉన్నదా? www.apteachers.in

**జవాబు:** ఉన్నది, జి.వో.నం.52, ఆర్థిక, తేది .25.2.10, లోని రూల్ 7(iii) ప్రకారం మీ ఇంక్రిమెంట్ తేదిని మీ జూనియర్ తేదికి ప్రీ పోన్ చేసి అక్టోబర్ లోనే వార్షిక ఇంక్రిమెంట్ విడుదల చేస్తారు మీ వేతనం వివరాలు, మీ జూనియర్ వివరాలతో కంపారిటివ్ స్టేట్ మెంట్ తయారు చేసి ఇంక్రిమెంట్ తేది ప్రీ పోన్మెంట్ కొకరు డి.డి.వో కు దరఖాస్తు చేసుకోండి (Ch.Ravi,Ikyopadhyaya, Dec-10)

---

**4.ప్రశ్న:** నేను నవంబర్ 96 లోను, నా మిత్రుడు జూలై 97 లోను ఎస్.జి.టి గా చేరాము. నేను 2002 నవంబర్లో ఎస్ఎ(పి.ఎస్) గాను, అతను 2006 మార్చ్ లో ఎస్.ఎ(ఇంగ్లీష్) గాను పదోన్నతి పొందాము. 1.7.08 నాడు నా వేతనం రు.8170, అతని వేతనం రు. 7770. ఇద్దరి వేతనం ఆర్.పి.ఎస్. 10 నందు రు.14860 గా స్థిరీకరించారు వార్షిక ఇంక్రిమెంట్ తేది జూలై లోనే ఉన్నందున, అతను నా కంటే 4 నెలలు ముందుగా ఇంక్రిమెంట్ పొందుతున్నారు. నాకు అతనితో ప్రీ పోన్మెంట్ కు అవకాశం ఉన్నదా? సబ్జెక్ట్ వేరనే కారణంతో మా ప్రధానోపాధ్యాయులు ప్రీపోన్మెంట్ చేయటానికి నిరాకరిస్తున్నారు సమంజసమేనా?

**జవాబు:** ప్రధానోపాధ్యాయుని అభ్యంతరం సమంజసం కాదు. ప్రీ పోన్మెంట్ ఆఫ్ ఇంక్రిమెంట్ కు ఒకే సబ్జెక్టు నిబంధన వర్తించదుజి.వో.52, తేది 25.2.10 లోని రూల్ . 7(iii) నందు ఒకే కేడర్ అనే పదాన్ని ఉపయోగించారు కాగా అదే జి.వో. లోని రూల్ 6(i)(b) స్టెప్ అప్ నిబంధనలలో ఒకే కేటగిరి అనే పదాన్ని ఉపయోగించారు. ఈ రెండింటి మధ్య తేడాను గమనించాలి.(—Ikyopadhyaya Ch.Ravi Dec-2010)

---

**5.ప్రశ్న:** నేను 1994 డి.ఎస్.సి. లో ఎస్.జి.టి. గా ఎంపికై 5.1.96 న విధులలో చేరాను. నాకు నవంబర్ 2002 న ఎస్.ఎ(పి.ఎస్.) ప్రమోషన్ వచ్చింది. కాగా అదే డి.ఎస్.సి. లో ఎంపికై 21.12.95 న చేరిన ఒక ఉపాధ్యాయునికి 31.1.2009 న ఎస్.ఎ. (పి.ఎస్.) ప్రమోషన్ వచ్చింది. ఆమె వేతనం నా వేతనం కంటే ఎక్కువగా ఉన్నది. ఆమె వేతనం తో సమంగా , నా వేతనాన్ని స్టెప్ అప్ చేసుకోవచ్చా? ఆమె ఎస్.జి.టి. గా నాకంటే ముందే జాయిన్ అయ్యారు కనుక నాకు స్టెప్ అప్ వర్తించదు అంటున్నారు సమంజసమేనా ?

**జవాబు:** ఒకే డి.ఎస్.సి కి చెందిన ఒకే కేటగిరి ఉపాధ్యాయులు సీనియారిటి వారి డి.ఎస్.సి. మెరిట్ కం రోస్టర్ ర్యాంక్ ను బట్టి నిర్ణయించబడుతుంది చేరిన తేదిని బట్టి కాదు, మీరు 15 రోజులు ఆలస్యంగా చేరినప్పటికి డి.ఎస్.సి మెరిట్ కం రోస్టర్ ర్యాంక్ లో ముందుగా చేరిన ఉపాధ్యాయుని కంటే ముందున్నట్లయితే మీరే సీనియర్ గా పరిగనించబడుతారు. అప్పుడు ఆమె వేతనంతో సమానంగా స్టెప్ అప్ తీసుకోవడానికి వీలుపడుతుంది(—Dec 2010)

---

**6.ప్రశ్న:** నేను 14.2.79 న ఎస్.జి.టి.గా చేరి 1.11.2002 న ఎస్.ఎ. (సోషల్) గా ప్రమోషన్ పొందాను. నా జూనియర్ 16.2.79 నాడు ఎస్.జి.టి గా చేరి 16.2.2003 న 24 సం|| లకు ఒక ఇంక్రిమెంట్ తీసుకుని జూన్ 2003 న ఎస్.ఎ (సోషల్) గా ప్రమోషన్ పొందాడు. 1.7.08 నాటికి అతను నాకంటే ఒక ఇంక్రిమెంట్ ఎక్కువ పొందుతున్నాడు అతనితో నాకు స్టెప్ అప్ అర్హత ఉన్నదా?

**జవాబు:** అర్హత ఉన్నది. జి.వో నం.52, ఆర్థిక, తేది 25.2.10 లోని రూల్ 6B(1) ప్రకారం మీరు 1.7.08 నాడు మీ జూనియర్ వేతనం తో సమానం గా స్టెప్ అప్ తీసుకోవచ్చు.—(Jan 2011, Ikyopadhyaya, Ch.Ravi)

---

**7.ప్రశ్న:** 18.1.2002 న సర్వీసులో చేరిన ఎస్.జి.టి. 1.1.11 న రు.12910 వేతనం పొందుతూ ఉండగా, 19.10.02 న చేరిన ఎస్.జి.టి 19.10.2010 నుండే 12910/- వేతనం పొందుతున్నాడు. ఈ తేడాను ప్రీపోన్ మెంట్ ద్వారా సవరించావచ్చా?

**జవాబు:** సవరించవచ్చు. 2001,2002 డీఎస్సీ లలో నియామకమైన వారి మధ్య ప్రీ పోన్ మెంట్ కు అర్హత అవకాసం ఉన్నది. 1.7.08 న ఆర్.పి.ఎస్.2010 స్కేళ్ళలో సీనియర్ జూనియర్ ఒకే స్టేజి లో ఫిక్స్ ఐన తదుపరి జూనియర్ తన ఇంక్రిమెంట్ తేది1.10.08 నాడే పొందుచున్నాడు. అందువల్ల సీనియర్ ఇంక్రిమెంట్ తేదిని ప్రీ పోన్ చేసి 1.10.08 నాడే ఇంక్రిమెంట్ విడుదల చేయాలి.—(JAN2011)

**8.ప్రశ్న:** నేను సెప్టెంబర్ 89 లో ఎస్.జి.టి.గా నియామకమై 2001 డిసెంబర్ లో ఎస్.ఎ ప్రమోషన్ పొందాను.01.07.08 న జూనియర్ స్టెప్ అప్ తీసుకున్నాను. తదుపరి నా వార్షిక ఇంక్రిమెంట్ తేది సెప్టెంబర్2008 నాడు యధావిధిగా ఇంక్రిమెంట్ పొందాను. ఇది సరియైనదేనా.

**జవాబు:** సమంజసం కాదు. జి.వో 52, లోని రూల్ 7(iv) ప్రకారం మీరు స్టెప్పింగ్ అప్ పొందిన జూనియర్ ఆర్.పి.ఎస్ -10 స్కేళ్ళలో ఎప్పుడు ఇంక్రిమెంట్ పొందుతాడో మీరు కూడా అదే తేదికి ఇంక్రిమెంట్ పొందాల్సి ఉంటుంది (February 2011 ) www.apteachers.in

---

**9.ప్రశ్న:** నా వార్షిక ఇంక్రిమెంట్ తేది ఏప్రిల్ నా జూనియర్ తేది నవంబర్. ఆర్.పి.ఎస్ -10 ప్రకారం ఒకే స్టేజి లో ఫిక్స్ అయ్యాము ప్రీ పోన్ మెంట్ పెట్టుకోవచ్చా? నాకు ఏప్రిల్ 2011 కు 8 సం||ల సర్వీసు పూర్తి అవుతుంది ప్రీ పోన్మెంట్ తీసుకుంటే 8 సంవత్సరాల స్పెషల్ గ్రేడ్ స్కేల్ ఎప్పుడు మంజూరు చేస్తారు ?.

**జవాబు:** జి.వో 52 ఆర్థిక తేది 25.2.10 లోని రూల్ 7(iii) ప్రకారం మీరు మీ జూనియర్ తో సమానంగా ఇంక్రిమెంట్ తేదిని నవంబర్ 2008 కి ప్రీ పోన్ మెంట్ తీసుకోవచ్చు. ప్రీ పోన్ మెంట్ కారణంగా 8 సంవత్సరాల స్పెషల్ గ్రేడ్ స్కేల్ మంజూరులో మార్పు ఏమి ఉండదు. మీకు 8 సంవత్సరాల సర్వీసు పూర్తి ఐన తేది ఏప్రిల్ 2011 నాడే స్పెషల్ గ్రేడ్ స్కేల్ మంజూరు చేస్తారు (FEB 2011) www.apteachers.in

---

**10.ప్రశ్న:** నేను 95 డి.ఎస్.సి. లో ఎస్.జి.టి.గా ఎంపికై 6.7.95 న విధులలో చేరి 1.11.2002 న ఎస్.ఎ. (పి.ఎస్.) ప్రమోషన్ పొందాను. మరొకరు 7.7.95 న ఎస్.జి.టి.గా చేరి 31.1.95 న ఎస్.ఎ (పి.ఎస్) గా ప్రమోషన్ పొందారు. మెరిట్- కం- రోస్టర్ సెలక్షన్ జాబితాలో నా ర్యాంక్ 821, అతని ర్యాంక్ 585. ప్రస్తుతం సదరు ఉపాధ్యాయుని మూలవేతనం నాకంటే ఎక్కువగా ఉన్నది. నేను అతని స్టెప్ అప్ చేసుకోవచ్చా? స్టెప్ అప్ కోసం సీనియారిటి ని ఏ క్యాడర్ నందు చూడాలి ఏ ప్రాతిపదికన చూడాలి?

**జవాబు:** డి.ఎస్.సి. మెరిట్- కం- రోస్టర్ సెలక్షన్ జాబితాలో ర్యాంకుల ప్రకారం ఆ ఉపాధ్యాయుడే మీకంటే సీనియర్. కనుక అతనితో పోల్చి స్టెప్ అప్ తీసుకోవడానికి నిబంధనలు అనుమతించవు. స్టెప్పింగ్ అప్ కొరకు ఫీడర్ కేటగిరి మరియు ప్రమోషన్ కేటగిరి పోస్టు లలోని సీనియరిటీ మరియు వేతనములను పోల్చి చూస్తారు సీనియారిటి ని ఏ.పి. స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీసు రూల్స్ లోని రూల్33(b) ప్రకారం నిర్ణయిస్తారు. (MARCH 2011)

---

**11.ప్రశ్న:** నేను 2001 డి.ఎస్.సి లో ఎస్.జి.టి. గా ఎంపికై 18.1.2002 న సర్వీసు లో చేరాను. apprentice పీరియడ్ లో 122 రోజులు ఇ.వో. ఎల్. వినియోగించుకొని ఎమ్ఎస్సి చేసాను. ఆ కారణంగా నేను 21.5.04 నుండి స్కేల్ పొందాను. ఆర్.పి.ఎస్. 2010 నందు 2002 డి.ఎస్.సి. వారు నాకంటే ముందుగా ఇంక్రిమెంట్ పొందుతున్నారు. వారితో ప్రీ పోన్మెంట్ పెట్టుకోవచ్చా? (ii) నా ఇవోఎల్ కారణంగా సీనియారిటి కి ఏమైనా నష్టం ఉంటుందా?

**జవాబు:** 1.7.08 నాటికి ప్రీ రివైజేడ్ (ఆర్.పి.ఎస్- 05) స్కేల్స్ నందు మీ జూనియర్ మీకంటే తక్కువ వేతనం పొందుతూ , 1.7.08 నాడు ఆర్.పి.ఎస్ - 10 నందు వేతనం సమానంగా స్థిరీకరించబడి జూనియర్ ముందుగా ఇంక్రిమెంట్ పొందుతూ ఉన్న యెడల జివో. 52, ఆర్థిక తేది 25.2.10 లోని రూల్ 7(iii) ప్రకారం సీనియర్ ఇంక్రిమెంట్ తేది జూనియర్ తేదికి మార్పు చేయాలి కనుక మీరు ప్రీ పోన్ మెంట్ కు అర్హులే.

(ii) అధికారికంగా మంజూరు చేయబడిన ఇవోఎల్ కాలం వల్ల సీనియరిటీ కి నష్టం జరగదు. డి.ఎస్.సి. సెలక్షన్ సందర్భంలో మెరిట్- కం- రోస్టర్ ర్యాంక్ ప్రకారం నిర్ణయించబడిన సీనియరిటీ నే కొనసాగుతుంది (MARCH 2011) www.apteachers.in

---

**12.ప్రశ్న:** 96 డి.ఎస్.సి. కి చెందిన నేను నవంబర్ 2002 ఎస్.ఎ ఇంగ్లీష్ ప్రమోషన్ పొందాను నా ఇంక్రిమెంట్ తేది నవంబర్. అదే డి.ఎస్.సి కి చెందిన వారు కొందరు 2006 మార్చ్ లో ప్రమోషన్ పొందారు. ఎస్.జి.టి లో నాకంటే సీనియర్ గా ఉన్న ఒకరి ఇంక్రిమెంట్ తేది జూలై గ ఉన్నది ఎస్.జి.టి లో నాకంటే జూనియర్ గా ఉన్న మరొకరి ఇంక్రిమెంట్ తేది ఆగష్టు గా ఉన్నది వీరిలో నేను ఎవరితో ప్రీ పోన్ మెంట్ తీసుకోవచ్చు?

**జవాబు:** ప్రీ పోన్ మెంట్ తీసుకోవడానికి ప్రస్తుత క్యాడర్ కి సీనియారిటి ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారుజి.వో. 52 ఆర్థిక 25.2.10 లోని రూల్ 7(iii) ప్రకారం ఆర్.పి.ఎస్ 2005 లో మీరు మీ జూనియర్ కంటే ఎక్కువ వేతనం పొందుతూ, 1.7.08 నాడు ఆర్.పి.ఎస్ 2010 స్థిరీకరణలో ఒకే స్టేజి వద్ద స్థిరీకరించబడి మీ కంటే ముందుగా అంటే జూలై/ ఆగష్టు లోనే ఇంక్రిమెంట్ పొందుతూ ఉన్న యెడల మీకు కుడా వారితో సమానంగా ఇంక్రిమెంట్ పొందే అర్హత ఉంటుంది జూలై ఇంక్రిమెంట్ తేది కలిగిన జూనియర్ తో ప్రిపోన్ చేసుకోవడమే మీకు లాభదాయకము.

---

**13. ప్రశ్న:** 2002 డి.ఎస్.సి లో లన్ ట్రైన్డ్ ఎంపికైన ఉపాధ్యాయునికి ఇవో.ఎల్. కారణంగా ఇంక్రిమెంట్ తేది డిసెంబర్ నుండి జూలై కి మారింది ఆర్.పి.ఎస్. 2010 వేతన స్థిరీకరణ అనంతరం2002 బాచ్ అందరికంటే ముందుగా అతను ఇంక్రిమెంట్ పొందుతున్నాడు. అతనితో మిగిలిన ఉపాధ్యాయులు ప్రీ పోన్ మెంట్ తీసుకోవచ్చా ?

**జవాబు:** తీసుకోవచ్చు. ఆర్.పి.ఎస్ 2010 వేతన స్థిరీకరణ జరిగిన తేది1.7.08 కి ముందు అతను మిగిలిన వారికంటే తక్కువ వేతనం పొందుతూ, ఫిక్షేషన్ లో వేతనం సమానమై ముందుగా ఇంక్రిమెంట్ పొందుతూ ఉంటె జి.వో 52 ఆర్థిక 25.2.10 లోని రూల్ 7(iii) ప్రకారం సర్వీసులో అతనికంటే సీనియర్ గా ఉన్న వారందరూ అతనితో సమానం గా ఇంక్రిమెంట్ తేదిని ప్రీ పోన్ చేసుకునే అవకాశం ఉన్నది.

---

**14. ప్రశ్న:** స్టెప్ అప్ నిబంధనలలో సేమ్ కేటగిరి అంటే ఏమిటి స్కూల్ అసిస్టంట్స్ అందరు ఒకే కేటగిరి గా పరిగణించబడతారా ?

**జవాబు :** సర్వీసు నిబంధనల ఉత్తర్వులు ప్రకారం స్కూల్ అసిస్టెంట్స్ అందరు ఒకే క్లాసు క్యాడర్ గా పరిగణించబడుతారు. స్కూల్ అసిస్టెంట్స్ లోని ప్రతి సబ్జెక్టు ఒక కేటగిరి గా పరిగణించబడుతుంది. స్టెప్ అప్ నిబంధనలలో "సేమ్ కేటగిరి " అంటే "ఒకే సబ్జెక్టు కు చెందిన అని అర్ధం చేసుకోవాలి.

(ii)సీనియర్ , జూనియర్ వేర్వేరు కేటగిరి సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్స్ చెందిన పోస్టు లలో ఉంటేనిబంధనల ప్రకారం స్టెప్ అప్ కు అవకాశం లేదు

---

**15.ప్రశ్న:** నేను 96 డి.ఎస్.సి. ద్వారా ఎస్.జి.టి. గా నియమింపబడి, 2009 జనవరి లో ఎస్.ఎ (ఇంగ్లీష్) ప్రమోషన్ పొందాను. అదే డి.ఎస్.సి లో ఎంపికైన నా మిత్రుడు 2010 జూన్ లో ఎస్.ఎ (ఇంగ్లీష్) ప్రమోషన్ పొందాడు. అతను SPP-I(A) స్కేల్ పొందడం వల్ల నాకంటే ఒక ఇంక్రిమెంట్ అదనంగా పొందుతున్నాడు. నేను అతనితో స్టెప్ అప్ చేసుకోవచ్చా?

## STEP UP AND PREPONEMENT CLARIFICATIONS – IKYOPADHYAYA BY CH.RAVI

**16.జవాబు:** మీ మిత్రుడు ఎస్.జి.టి లో మీ కంటే జూనియర్ అయి ఉంటే జి.వో.93 ఆర్థిక తేది 3.4.10 ప్రకారం స్టెప్పింగ్ ఆఫ్ పే చేసుకోవచ్చు.(ఆగష్టు 2011)

**ప్రశ్న:** నాకు PRC 2010 స్కేళ్ళలో తేది 1.7.08 కి జూనియర్ తో స్టెప్ అప్ జరిగింది నా ఇంక్రిమెంట్ తేది. 1.1.09 మరియు నా జూనియర్ ఇంక్రిమెంట్ తేది 1.4.09. మా MEO గారు నాకు తేది. 1.1.09 కి ఇంక్రిమెంట్ మంజూరు చేసారు. కానీ ట్రెజరీ వారు జూనియర్ ఇంక్రిమెంట్ తేది ఐన 1.4.09 కి మాత్రమె ఇంక్రిమెంట్ వస్తుంది అని అభ్యంతరం పెట్టినారు ఇది సరియైనదేనా?

**జవాబు:** ఆడిట్ వారి అభ్యంతరం సరియైనది కాదు. స్టెప్ అప్ అనంతరం సీనియర్ ఇంక్రిమెంట్ తేది కొనసాగుతుంది ఒకవేళ జూనియర్ ఇంక్రిమెంట్ తేది సీనియర్ తేది కంటే ముందుగా ఉంటే ఆ తేదికి సీనియర్ కు ఇంక్రిమెంట్ మంజూరు చేయబడుతుంది. కనుక మీకు తేది. 1.1.2009 కి ఇంక్రిమెంట్ ఇవ్వటం సరియైనదే.(సెప్టెంబర్ 2011)

---

**17.ప్రశ్న:** నేను, నా మిత్రుడు 96 డి.ఎస్.సి లో ఎస్.జి.టి. లు గా ఎంపికై 13.2.97, 12.2.97 న ఉద్యోగం లో చేరాము. నేను 1.2.09 న, అతను 28.6.2010 న ఎస్.ఏ. (బయో సైన్సు ) గా ప్రమోషన్ పొందాము. ఇరువురికి ఎఫ్.ఆర్ (22) "బి" ప్రకారం ప్రమోషన్ పోస్టులో వేతన స్థిరీకరణ జరిగింది కానీ అతను 12 సంవత్సరాల స్కేలు తీసుకుని ప్రమోషన్ పొందడం వల్ల నాకంటే ఒక ఇంక్రిమెంట్ అదనంగా పొందుచున్నాడు. నాకు అతని తో స్టెప్ అప్ కు అవకాశం ఉన్నదా?

**జవాబు:** ఉన్నది. ఎస్.జి.టి. గా కుడా మీ మిత్రుని కంటే మీరు సీనియర్ అయిన యెడల జి.వో. 93 ఆర్థిక తేది. 3.4.10 లోని రూల్ 3(c)(v) ప్రకారం మీరు స్టెప్పింగ్ ఆఫ్ పే పొందటానికి అర్హులు.(జనవరి 2012)

---

**18. ప్రశ్న:** నేను 3.11.0.96 నుండి ఎస్.జి.టి. గా పనిచేస్తూ 3.2.2009 న ఎస్.ఏ (మాథ్స్) ప్రమోషన్ పొందాను. జూనియర్ తో స్టెప్ అప్ తీసుకున్నాను అతని ఇంక్రిమెంట్ తేది నవంబర్ . నాకు ఇంక్రిమెంట్ అక్టోబర్ లో వస్తుందా? నవంబర్ లో వస్తుందా?

(ii. ) ఒక సంవత్సరం దాటితే స్టెప్ అప్, లోపైతే ప్రీ పోన్మెంట్ అంటున్నారు.కరక్టేనా?

**జవాబు:** అక్టోబర్ లోనే వస్తుంది జి.వో. 93 ఆర్థిక తేది 3.4.10 ప్రకారం 1.7.08 తరువాత జూనియర్ వేతనం తో సమానం గా సీనియర్ వేతనాన్ని స్టెప్ అప్ చేసిన సందర్భం లో సీనియర్ కు ఇంక్రిమెంట్ ఎప్పుడు ఇవ్వాలి అన్న విషయం ప్రస్తావించలేదు. కనుక సాధారణ ఇంక్రిమెంట్ తేదినే కొనసాగుతుందని బావించాలి.

(ii) ఆ బావన సరియైనది కాదు. RPS 2010 ఫిక్సేషన్ కన్నా ముందు సీనియర్ వేతనం ఎక్కువగాను, జూనియర్ వేతనం తక్కువ గాను ఉండి, RPS 2010 ఫిక్సేషన్ నాడు ఒకే స్టేజ్ వద్ద ఫిక్సేషన్ జరిగి జూనియర్ ముందుగా ఇంక్రిమెంట్ పొందుతూ ఉన్న యెడల సీనియర్ ఇంక్రిమెంట్ ను కుడా జూనియర్ తో సమానం గా అదే నెలలో విడుదల చేయడాన్ని ప్రీ పోన్ మెంట్ అంటారు.

ఒక క్యాడర్ నుండి మరొక క్యాడర్ కు ప్రమోషన్ పొందిన సందర్భం లో సీనియర్ ఎఫ్.ఆర్. 22B లేదా ఏ.ఏ.ఎస్. ప్రయోజనం పొందకుండా ప్రమోటై, జూనియర్ ఆ ప్రయోజనం పొందిన తరువాత ప్రమోటైనందున అదనంగా వేతనం పొందుతున్న యెడల సీనియర్ వేతనాన్ని జూనియర్ తో సమానం చేయడాన్ని స్టెప్ అప్ అంటారు. (march 2012)

---

**19.ప్రశ్న:** నేను, నా మిత్రునితో స్టెప్ అప్ తీసుకున్నాను. తరువాత అతను మరొకరితో ప్రీపోంమెంట్ తీసుకుని 11 నెలలు ముందుగా ఇంక్రిమెంట్ పొందుతున్నాడు. నేను కుడా మరల నా మిత్రునితో ప్రీపోన్మెంట్ చేసుకోవచ్చా?

**జవాబు:** మీరు 1.7.08 నాడు జి.వో.52, ఆర్థిక తేది .25.2.10 ప్రకారం స్టెప్ అప్ తీసుకున్న అనంతరం ఆర్పిఎస్ 2010 లో ఇరువురి వేతనం ఒకే స్టేజి లో ఫిక్సేషన్ జరిగిన యెడల , మీకు మీ మిత్రుని ఇంక్రిమెంట్ తేది కే ఇంక్రిమెంట్ లభిస్తుంది ఆ తరువాత ఆయన తనకంటే జూనియర్ (నిబంధనల ప్రకారం ) ప్రీ పోన్మెంట్ తీసుకుంటే మీకు కుడా అది వర్తిస్తుంది (మార్చ్ 2012)

---

**20.ప్రశ్న:** నేను 2001 డి.ఎస్.సి. ద్వారా జనవరి2002 నుండి ఎస్.జి.టి గా పని చేస్తున్నాను ఆర్.పి.ఎస్. 2010 ఫిక్సేషన్ అనంతరం అక్టోబర్ 2002 లో నియామకమైన ఉపాధ్యాయునితో ఇంక్రిమెంట్ ప్రీపోంమెంట్ తీసుకున్నాను. 2001 లో నియామకమైన వారు కొందరు వారి ఇంక్రిమెంట్ జులై కి ప్రీపోంమెంట్ చేయించుకున్నారు. నేను మరల వారితో సమానం గా ప్రీపోంమెంట్ చేసుకోవచ్చా?

**జవాబు:** అవును. చేసుకోవచ్చు.

---

**21.ప్రశ్న:** నేను 2002 జనవరిలో ఎస్.జి.టి గా నియామకమయ్యాను. మా డి.ఎస్.సి లోనే ఎంపికైన నా జూనియర్ ఆరు నెలల ఇ.వో.ఎల్ కారణంగా ఇంక్రిమెంట్ తేది పోస్ట్ పోన్ అయింది. ఆర్.పి.ఎస్. 2010 ఫిక్సేషన్ లో ఇరువురి వేతనం ఒకే స్టేజి లో స్థిరీకరించబడినది అతనికి జులై లోనే ఇంక్రిమెంట్ వస్తుంది నేను జనవరి వరకు ఆగాల్సి వస్తుంది ప్రీపోంమెంట్ కు STO ఒప్పుకోవడం లేదు. జీత నష్టపు సెలవు వాడుకున్న వారితో ప్రీపోంమెంట్ కుదరదంటున్నారు. సమంజసమేనా?

**జవాబు:** సమంజసం కాదు. జూనియర్ ఇంక్రిమెంట్ ఏ కారణం చేత వెనుకకు జరిగినప్పటికీ ఆర్పి.ఎస్.2010 ఫిక్సేషన్ తదుపరి మీకంటే ముందే ఇంక్రిమెంట్ పొందుతున్నందున జి.వో.52 తేది 25.2.2010 లోని రూల్ 7(iii) ప్రకారం మీరు ప్రీపోంమెంట్ కు అర్హులు. (ఏప్రిల్ 2012)

---

These Questions and Answers are collected from Ikyopadhyaya Monthly Magazine.

Clarifications given by Ch.Ravi Garu Chief Editor and GO's Expert and Editorial Board Members of IKYOPADHYAYA.

For Full details Please read the respective months Ikyopadhyaya Magazine.

Collected by www.apteachers.in

Stay visited for further Updates..

www.apteachers.in